
Andhra Christian College, Guntur
A.C. College Alumni Association
Inter-Collegiate General Studies Quiz Competition-2023
Dt. 18-12-2023
Monday
Time: 2pm
WELCOME


Andhra Christian College Guntur.
ACC Alumni Association
GS Quiz Competition – 2023
WELCOME
Date :18-12-2023
Time: 2 pm
Venue : JD Seelam Seminar Hall
Lamp Dimming


A.C. College Alumni Association
Time: 2pm



ద్యాయిని నర్రా ఉషాకుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఏసీ కళాశాలలో క్విజ్ పోటీలు

గుంటూరు(విద్య), డిసెంబరు 19: స్థానిక ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో మంగళవారం పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో అంతర కళాశాల క్విజ్ పోటీలు ప్రారంభమయ్యాయి. కళాశాల కార్యదర్శి పరదేశి బాబు, ప్రిన్సిపాల్ కొమ్మాలపాటి మోజెస్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ప్రథమ, ద్వితీయ బహుమతుల నగదు రూ.30 వేలను పూర్వ విద్యార్థి, ఐఆర్ఎస్ కమిషనర్ మేకతోటి దయాసాగర్ ఆయన తల్లిదండులు, సోదరుడి జ్ఞాపకార్థం స్పాన్సర్ చేశారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోజెస్ బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి సంఘం కార్యదర్శి డాక్టర్ ఎజ్రా విజయ్‌శేఖర్, నిర్వహించారు. డాక్టర్ మైఖైల్ వినయ తేజ, డాక్టర్ పీబి శరా తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ కళాశాలల క్విజ్ పోటీలు

గుంటూరు ఎడ్యుకేషన్: స్థానిక ఆంధ్ర క్రైస్తవ (ఏసీ) కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘ ఆధ్వర్యంలో అంతర్ కళాశాలల క్విజ్ పోటీలు మంగళవారం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ మోస్ట్ రెవరెండ్ కేఎఫ్ పరదేశిబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మోజెస్ పర్యవేక్షణలో పోటీలు నిర్వహించారు. పూర్వ విద్యార్థి, ఆదాయపు పన్ను శాఖ విశ్రాంత కమిషనర్ మేకతోటి దయాసాగర్ తన తల్లిదండ్రులు, సోదరుని జ్ఞాపకార్థం అందజేసిన రూ.30 వేలతో ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో ప్రభుత్వ మహిళా కళాశాల రూ.20 వేలు, ఏసీ కళాశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి కింద రూ.10 వేలు అందుకున్నారు. బెన్నినస్ స్పాన్సర్ చేసిన రూ.ఐదు వేలను తృతీయ బహుమతి రూపంలో ఏసీ కళాశాల పీజీ విద్యార్థులు గెలుపొందారు. డీఎస్పీ ఐజక్ ప్రభాకర్ స్పాన్సర్ చేసిన రూ.రెండువేల కన్సొలేషన్ బహుమతులను జేకేసీ కళాశాల విద్యార్థులు గెలుచుకున్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మోజెస్ మాట్లాడుతూ, విద్యార్థులు నిరంతరం కష్టపడి చదివి, పోటీ పరీక్షల్లో నెగ్గి ప్రజాసేవలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి సంఘ కార్యదర్శి డాక్టర్ ఎజ్రా విజయ్‌శేఖర్, డాక్టర్ మైఖేల్ వినయ తేజ, డాక్టర్ పీబీ శరా, డాక్టర్ డయానా సత్యలత, ప్రభాకర్, రాజశేఖర్, శాంతి ప్రియ రంజని, డాక్టర్ ప్రశాంతి పాల్గొన్నారు.




క్విజ్ పోటీల విజేతలతో
ప్రిన్సిపాల్ మోజెస్, పూర్వ విద్యార్థులు